14-06-2005

**భారతీయ రిజర్వు బ్యాంకు**

**విదేశీ మారక విభాగం, కేంద్ర కార్యాలయం**

**ముంబయి-400 001**

---

**ఆర్‌బిఐ/2004-05/492**

**ఎ.పి. (డిఐఆర్‌సిరీస్)** సర్క్యులర్ **(గస్తీపత్రం) నెం. 46**

విదేశీ మారక లావాదేవీలు నిర్వహించే అన్ని బ్యాంకులకు

ఆర్యా,

**నివాస భారతీయులు విదేశీయాత్రలో అంతర్జాతీయ**

**డెబిట్ కార్డులు/నిల్వ విలువ కార్డు/చార్జికార్డులు/స్మార్ట్ కార్డుల**

**ఉపయోగించడం గురించి**

ఆర్‌బిఐ 3.5.2000 నాటి ప్రకటనలో (నెం.పెమా 15/2000-ఆర్‌బి) కరెన్సీలాగే డెబిట్ కార్డులు, ఎటిఎమ్ కార్డు లేదా ఇతర సాధనాలను ఆర్థిక బాధ్యత కల్గించుటకు ఉపయెగించవచ్చని తెలిపింది. నివాసులు విదేశ పర్యటనలో ఉన్నప్పుడు కార్డు పరిమితికి లోబడి అంతర్జాతీయ క్రెడిట్ కార్డుల ద్వారా చేసే చెల్లింపులకు విదేశీ మారక యాజమాన్యం (కరెంట్ ఖాతా లావాదేవీలు) నియమాలు 2000లోని నియమం 5 లో ఉండే పరిమితులు వర్తించవని 24.02.2003న గస్తీ పత్రం (ఎ.పి. (డిఐఆర్‌సిరీస్) నెం. 73) స్పష్టీకరించింది.

**ఎ) అంతర్జాతీయ డెబిట్ కార్డులు:**

2. విదేశీ మారకం నిర్వహించే బ్యాంకులు (ఏడి బ్యాంకులు) అంతర్జాతీయ డెబిట్ కార్డులు జారీచేయవచ్చు. వీటిని నివాస భారతీయులు ఉపయోగించి నగదు తీసుకోవడానికి లేదా విదేశీ వ్యాపార సంస్థల చెల్లింపుకు విదేశీ పర్యటనలో ఉపయోగించవచ్చు. అనుమతించిన కరెంట్ ఖాతా లావాదేవీలకు మాత్రమే ఉపయోగించవచ్చు. **ఈ కార్డుల ఉపయోగం ద్వారా జరిపే చెల్లింపులకు కాలానుగుణంగా సవరించిన షెడ్యూల్ నియమాలు వాటితోపాటు భారత ప్రభుత్వ ప్రకటన తేదీ 3.5.2000 నెం.జి.ఎస్‌ఆర్ 381 (ఇ) నియమాలు అంశాల వారీగా వర్తిస్తాయని స్పష్టీకరిస్తున్నాయి.**

3. అంతర్జాతీయ డెబిట్ కార్డులను ఉపయోగించి ఇంటర్నెట్‌లో లాటరీ టికెట్లు, నిషేధిత పత్రికల కొనుగోలు, స్వీప్‌స్టేక్‌లలో పాల్గొనడం, కాల్‌బాక్ సేవల చెల్లింపులు మొ॥

చేయకూడదు. ఇటువంటి అంశాలకు/కార్యకలాపాలకు విదేశీ మారకం తీసుకోవడానికి అనుమతించరు.

**4. పత్రాలను తీసుకోవడం, నివేదించడం:**

విదేశీ మారకం విడుదలకు కావలసిన విధానాలు మరియు పత్రాల సేకరణ జరిపామో లేదో నిర్ధారించుకొని ఎడి బ్యాంకులు అంతర్జాతీయ డెబిట్ కార్డులను జారీ చేయాలి. ఎడి బ్యాంకుల విదేశీ మారక/అంతర్జాతీయ బ్యాంకింగ్ విభాగాలు ప్రతి ఏటా డిసెంబర్ 31 (సూచించిన అనుబంధం ప్రకారం) ఒక క్యాలెండర్ సంవత్సరంలో అంతర్జాతీయ డెబిట్ కార్డ్ వినియోగదార్లు లక్ష యుఎస్ డాలర్లు మించి సరాసరిన ఫోరెక్స్ ఉపయోగం చేస్తే అట్టి లావాదేవీల స్టేట్‌మెంట్ దాఖలు చేయాలి. ముంబయిలోని కేంద్రకార్యాలయంలో విదేశీ చెల్లింపు విభాగం, విదేశీ మారక విభాగం చీఫ్ జనరల్ మేనేజర్‌కు ఈ స్టేట్‌మెంట్ తదుపరి సంవత్సరం జనవరి 20 తేదీలోగా పంపాలి.

**బి. నిల్వ విలువ కార్డులు / చార్జి కార్డులు / స్మార్ట్ కార్డులు మొ.:**

5. ఎడి బ్యాంకులు నివాస భారతీయుల విదేశీ చెల్లింపులకు పై తరహా కార్డులు కూడా జారీ చేస్తున్నాయని మా దృష్టికి వచ్చింది. వీటిని వినియోగదారులు విదేశీ వ్యాపారులకు సొమ్ము చెల్లించడానికి లేదా ఎటిఎమ్‌ల ద్వారా సొమ్ము తీసుకోవడానికి ఉపయోగిస్తున్నారు. ఆర్‌బిఐ నుంచి ఈ కార్డుల జారీకి ఎటువంటి అనుమతి అక్కర్లేదు. **అయితే ఆ కార్డుల ఉపయోగం అనుమతించిన కరెంట్ ఖాతా లావీదేవీలకు పరిమితం. కాలానుగుణంగా సవరణలు పొందుతున్న విదేశీ మారక నిర్వహణ (కరెంట్ ఖాతా లావాదేవీలు) నియమాలు 2000 లో సూచించిన పరిమితులకు లోబడి ఉంటుంది.**

6. అధికృత డీలర్లు, బ్యాంకులు ఈ గస్తీపత్రంలోని విషయాలను వినియోగదార్లకు తదితరులకు తెలియజేయాలి.

7. ఈ గస్తీపత్రం విదేశీ మారక యాజమాన్య చట్టం, 1999 (1999 నాటి 42వ చట్టంలోని సెక్షన్ 10 (4), 11(1) ప్రకారం జారీ అయింది). దీనిలోని నిర్దేశాలు ఇతర చట్టాలలోని అనుమతులకు / ఆమోదాలకు ఆటంకం కాకుండా వర్తిస్తాయి.

మీ విధేయుడు

**(వినయ్ బైజాల్)**

జనరల్ మేనేజర్ ఇన్‌చార్జి

---

**ప్రోఫార్మా:**

క్యాలెండర్ ఏడాది కాలంలో లక్ష యుఎస్ డాలర్లు మించిన అంతర్జాతీయ డెబిట్ కార్డుల ద్వారా వినియోగించుకొన్న ఫోరెక్స్ వివరాల స్టేట్‌మెంట్ - డిసెంబర్... నాటికి -

**బ్యాంకు పేరు:**

| ఖాతాదారు పేరు | మొత్తం (డాలర్లలో) | | రిమార్కులు |
|---|---|---|---|
| | నగదు తీసుకున్నది | వ్యాపార సంస్థలకు వాడింది | |
| | | | |

సంతకం :

పేరు మరియు హోదా :

తేదీ :

ముద్ర :